## మల్లికార్జున ఖర్గే సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



మధిర, జూలై 4 (వుదయం ప్రతినిధి) దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నిర్వహించే సభకు మధిర మండలం నుంచిగ్రామ శాఖ అధ్యక్షులకు, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షుల శుక్రవారం భారీ సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల ప్రకారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభకు హాజరయ్యారు.

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి...

**డ్రైనేజీలు వాగులు కలుషిత ప్రాంతాలను శుభ్రపరచాలి...**
**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

జగిత్యాల జూలై 04 (వుదయం ప్రతినిధి) 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ లో నగరంలో వ్యర్థ నివారణ డ్రెయిన్ లు వాగులు ప్రభుత్వ భూములు శుభ్రపరచ పనులను త్రిక తన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు 6వ వార్డు గోవిందపల్లి రామాలయం పక్కన ఉన్న ఎండోమెంట్ భూములు 18 వ వార్డు పెద్దనాల ఎస్సారెస్పీ కాలువ వద్ద శంకులపల్లి 14వ వార్డు సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రైనేజ్ లు వాగులు కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడల్ లో తీసుకోవాలని మున్సిపల్ నీటిపారుదల ఎండోమెంట్ శాకాల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు ప్రైవేటు భూముల యజమానులు తమ భూములోని ముళ్ళ మొక్కలను చెట్లపొదలను తొలగించకపోతే జరిమానాల విధించి ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొని ప్రజలకు





పర్యావరణ పరిశుభ్రత కనిపించేలా చూడాలన్నారు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో సమయానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు

## సహకార సంఘాల ప్రాధాన్యత పై విద్యార్థులకు అవగాహన

ధర్మపురి జులై 04(వుదయం విలేకరి):అంతర్జాతీయ సహకార సంఘం రోజును పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, బాయ్స్ పాఠశాలలో సహకార సంస్థల పాత్ర, ప్రాధాన్యత పైవిద్యార్థుల కోసం విద్య ప్రోత్సహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సహకార సంఘాల పాత్ర ఎలా ఉంటుందో, ఈ సంఘాలు చిన్న సన్నకారు రైతుల శ్రేయస్సు కొరకు ఎలా ఉపయోగ పడుతాయి అనే అంశాలనిపిల్లలకుతెలియజేశారు.విద్యార్థులను ప్రోత్సహించడా నికి పదవ తరగతి పిల్లలకు పరీక్ష రైటింగ్ ప్యాడ్స్ అందిస్తూ



పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలో మొదటి స్థానంలో రావాలి అని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘ కార్యాలయ ఆవరణ లో మొక్కలని నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్ , సంఘ డైరెక్టర్ పేరుమండ్ల ఎల్లాగౌడ్, సహకార ఆడాప్షన్ అధికారి బి.రాము,పాక్స్ ధర్మపురి సెక్రటరీ అయ్యోరీ రాజేష్ పాల్గొన్నారు.

## కీ. శే.శ్రీ కొణిజేటి రోశయ్య జయంతిని స్టేట్ ఫంక్షంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.

**అవోపా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు.**



పరకాల జులై 4 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా, తమిళనాడు, కేరళ రాష్ట్ర గవర్నర్ గా పని చేసి ఇటీవలే పరమపదించిన కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా పరకాల అవోపా అధ్యక్షులు ఎల్లంకి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోశయ్య ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి అని తమ ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రభుత్వాలు ఎలాంటి లోటు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించాయని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పరకాల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగబండి విద్యాసాగర్ మాట్లాడుతూ రోశయ్య స్థానం మరొకరితో భర్తీ చేయలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, ఫెర్టిలైజర్ షాప్స్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, చిన్నాలగోనాథ్, దేవా సతీష్, ఎర్రం జగదీశ్వర్లు, కొడకండ్ల మనోహర్ వైశ్య ప్రతినిధులు హాజరైనారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగ 78వ జయంతి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జూలై 04(వుదయం ప్రతినిధి): వంగవీటి మోహన రంగా 78వ జయంతి రామచంద్రపురం పట్టణంలో స్థానిక చప్పిడి వారు సావరం మోహన్ రంగా విగ్రహం వద్ద పట్టణ కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు తొగరు బ్రహ్మాజీరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ప్రథమ పౌరురాలు గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కనకాల వెంకటేశ్వరరావు అరిగెల నాగేశ్వరరావు తదితరులు హాజరై మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా కాపు జాతికే కాకుండా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని జైలులో ఉండి కూడా శాసన సభ్యునిగా ఎన్నికైన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు ఈ సందర్భంగా నారపరెడ్డి బలరాం తదితరులు మాట్లాడుతూ కాపులంతా ఐక్యతగా ఉండి సమస్యలపై పోరాటం చేయాలన్నారు పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాపు సంఘం కార్యవర్గాన్ని అభినందిస్తూ తో గరు బ్రహ్మాజీరావు ఆధ్వర్యంలో మన హక్కులు సాధించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్



కౌన్సిలర్లు పెంటపాటి శ్రీను పోతంశెట్టి కృష్ణ అంక%శీ% శ్రీనివాస్ పాలపర్తి మధు గొల్లపల్లి కృష్ణ అక్కల రేశ్వంతరాయ్ అక్కల ఠాగూర్ పసుపులేటి సత్తిబాబు కంచు మర్తి బాబురావు అక్కిరెడ్డి శ్రీను తాడిమల సత్తిబాబు
కారసాల నాగేశ్వరరావు
మట్టదుర్గ సాయి చందు
ఆదిత్య పడాల లోవరాజు
పోలిశెట్టి పెదబాబు పిట్టా నాని దొడ్డ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా బండారు వెంకటరమణ పసుపులేటి వారి సా వరం మున్సిపల్ స్కూలుకు అక్కడ టీచర్లకు కూర్చునేందుకు కుర్చీలు మూడు వేల రూపాయలు విలువ కలిగిన నాలుగు కుర్చీలను రంగా జయంతి సందర్భంగా స్కూలుకు బహుకరించారు అలాగే ఈ సందర్భంగా పట్టణ కాపు సంఘం ఏఎంసీ చైర్మన్గా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడైన అక్కల రిస్వంత్ రాయ్ (రిషి) కు కేటాయించాలని కాపు సంఘం తరపున స్థానిక మంత్రి కార్మిక శాఖ మంత్రి వారి తండ్రి సత్యంకు వాసంశెట్టి సుభాష్ సుభాష్ కు ప్రతిపాదించారు ఈ ఈ ప్రతిపాదనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాషు వారి తండ్రి సత్యంసానుకూలంగా స్పందించినట్లు పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు తో గరు బ్రహ్మాజీరావు వెల్లడించారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ మరియు బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



మేళ్లచెరువు/ హుజూర్నగర్ జూలై 4 (వుదయం ప్రతినిధి):మేళ్లచెరువు మండలం వేపల మాధారం లో హుజుర్నగర్ వ్యవసాయ మార్కెట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య కార్యక్రమంలో పాల్గొని పశువులకు, వ్యాధి నిరోధక టీకాలు, బలవర్ధక మందులు పంపిణి చేసిన హుజుర్నగర్ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్. హుజుర్నగర్ ఏరియా వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , సూపర్ వైజర్ ప్రవీణ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ ,మాజీ సర్పంచ్ సోమబోయిన బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి కృష్ణా రెడ్డి , మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్బాస్ , గ్రామ శాఖ అధ్యక్షులు పలిశెట్టి వెంకయ్య , మాజీ ఎంపీటీసీ పోశెబోయిన వెంకయ్య , మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు షేక్ ఆదాం, మాజీ పి ఏ సి యస్ డైరెక్టర్ గడ్డం సైదులు హుజుర్నగర్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యరగాని గోపి , రైతులు మరియు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...



కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) శ్రీ విద్యార్థి జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ 2007-2009 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కోరుట్ల మండలం వెంకటాపూర్ గుట్టపై శుక్రవారం నిర్వహించుకున్నారు అప్పటి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు అలనాటి చిలిపి చేష్టలు ఒకరినొకరు ఆప్యాయంగా తీపి గుర్తులను పంచుకున్నారు అప్పటి విద్యార్థులు కొందరు మృతి చెందగా వారికి నివాళులర్పించారు

## హత్య యత్నం కేసులో ముగ్గురు నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష...

**ఒక్కరికీ 1500 రూపాయల జరిమాన...**
**కీలక తీర్పును వెలువరించిన అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ**
**నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరు...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

జగిత్యాల జూలై 04 (వుదయం ప్రతినిధి) పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య యత్నం కేసులో జగిత్యాల అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ శుక్రవారం కీలక తీర్పును వెలువరించారు ఈ కేసులో మొత్తం ముగ్గురు నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు వివరాల్లోకి వెళ్తే తేదీ 16 8 2019న ఉదయం 9 గంటలకు పిర్యాదిదారుడు తన తల్లి అన్నయ్య మేనల్లుడుతో కలిసి కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పనికి హాజరవుతున్నారు ఆ సమయంలో ఆయన కాపలాదారులు తోట అనిల్ నారాయణ (32) ఆయన అన్నయ్య తోట మారుతి నారాయణ (35) ఆయన భార్య తోట జ్యోతి ఎం కాపు అందరూ రాములపల్లి (5) వంశస్థులు వీరందరూ తమ వ్యవసాయ భూముల వివాదాలను దృష్టిలో ఉంచుకుని అలాంటి శత్రుత్వంతో కౌబార్ గొడ్డలి వంటి ప్రాణాంతక ఆయుధాలను పట్టుకుని అక్కడికి వచ్చి వారిపై దాడి చేశారు మొదట వారు అతని అన్నయ్య తలపై కౌ కర్రతో కొట్టారు అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో కడుపులో ఎడమ వైపున కూడా పొడిచారు దీని కారణంగా అతని అన్నయ్య కిందపడి స్పృహ కోల్పోయారు తరువాత అతని తల్లి తలపై కర్రతో కొట్టగా తీవ్ర గాయాలయ్యాయి అతని అన్నయ్య తల్లిని చూసి అతను భయపడి అక్కడి నుండి తప్పించుకుని కడారి జనార్ధన్ ఇంటి వెనుక ఉన్న గడ్డి కుప్పలో దాక్కున్నాడు వారు కూడా అతన్ని చంపడానికి మారణాయుధాలతో అతనిని వెంబడించి సమీపించారు అతను వారి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పుడు అతని మెడ తలపై కర్రతో కొట్టారు తరువాత అతను ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇస్తానని బిగ్గరగా అరుస్తూ జనార్ధన్ ఇంటి లోపలికి పరుగెత్తాడు లోపలి నుండి తలుపులు మూసుకున్నారు పోలీసులు వస్తారనే భయంతో, నిందితులు అక్కడి నుండి పారిపోయారు తోట అనిల్ తోట మారుతి తోట జ్యోతి లపై అవసరమైన చర్యలు తీసుకోవాలని తోట మహేందర్ పిర్యాదు ఇవ్వగా ఆ ఫిర్యాదుపై అప్పటి ఎస్ఐ బి జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది సాక్షులను విచారించిన జడ్జి నేరస్థులు ఏ1 నుండి ఏ3 వరకు ఉన్న నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఒక్కొక్కరికి 1500 రూపాయల చొప్పున జరిమానా విదించడం జరిగింది సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె మల్లికార్జున్ దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి జీవన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ కెవి సాగర్ సిఎంఎస్ కానిస్టేబుల్ త్రివేణ్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

## అభిమాన నాయకుడి పుట్టినరోజున రక్తదానం...

**మరోకరికి ప్రాణదానం...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పుట్టినరోజు వేడుకలు**




మెట్ పల్లి జూలై 04 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం యూత్ కాంగ్రెస్ అద్యక్షులు పుల్లూరి వెంకటేష్లి తన అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా అత్యవసర సమయంలో తన రక్తం ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు అదే సమయంలో కోరుట్ల పట్టణంలోని సాహితీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నస్రీన్ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమని కుటుంబ సభ్యులు తెలుపుతూ పేషెంట్ వాళ్లకు ఎవరు లేరని చెప్పడంతో బ్లడ్ బ్యాంక్ లో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పుల్లూరి వెంకటేష్ రక్తం పేషెంట్ బంధువులకు అందజేయడం జరిగింది ఒక పక్క అభిమానం చాటుకుంటు మరో పక్క ప్రాణధాతగా నిలిచిన పుల్లూరి వెంకటేష్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హన్మాండ్లు మెట్పల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ నాయకులు రవి రమేష్ విజయ్ అరుణ్ లు తదితరులు అభినందించారు

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు...



కుత్బుల్లాపూర్, జులై 4,(వుదయం ప్రతినిధి),మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ప్రగతినగర్ లోని సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, అభిమానులు ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, జ్యోతి నర్సింహారెడ్డి, వెంకటరామయ్యా, డాక్టర్ రాజు, ఎన్ ఎం సి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, స్వామి, డివిజన్ అధ్యక్షులు ముత్యాలు, భిక్షపతి, బొబ్బ శ్రీనివాస్, ఆనంద్ రెడ్డి, మధుసూదన్, నర్సింహరాజు, కురుమూర్తి, మహబూబ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు...

కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా ఆలయ కార్యవర్గ సభ్యులు ఆలయంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య ధర్మకర్తలు నేటి శ్రీనివాస్ కటుకం దివాకర్ గోడికే రాములు చిలువేరి విజయ్ కుమార్ కోట గంగాధర్ చిట్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు





## శేరిలింగంపల్లిలో హైడ్రా అధికారుల చర్యలు

చందానగర్,జూలై 04(వుదయం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నాలా ఆక్రమణలపై హైడ్రా అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. నల్లగండ్ల చెరువు నుంచి చందానగర్ వరకు విస్తరించి ఉన్న లింగంపల్లి నాలా వెంట అక్రమ నిర్మాణాలను శుక్రవారం తొలగిస్తున్నారు. నాలా విస్తరణకు 16 మీటర్లుగా నిర్ణయించిన అధికారులు, అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్నారు. ఈ చర్యలు భవిష్యత్తులో ఎదురయ్యే వరద ముప్పును తగ్గించడంలో సహాయపడతాయని అధికారులు తెలిపారు.

## భీంగల్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

బోధన్, జూలై 04(వుదయం ప్రతినిధి): భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ లను పోలీస్ స్టేషన్ కు పిలిచి ఎస్సై సందీప్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ఇతర విషయాలలో ఎక్కడా తల దూర్చవద్దని, గొడవల జోలికి వెళ్లవద్దని విధిగా పిలవగానే పీఎస్ లో హాజరు కావాలని ఎస్సై రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

జగిత్యాల జూలై 04 (వుదయం ప్రతినిధి) వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పిలుపు నిచ్చారు శుక్రవారం జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్ ' ( మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మొక్కలు నాటి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అన్నారు అనంతరం జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్





మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు సహకార సంఘాల పరిధి లోని అన్ని కార్యాలయాలు గోదాముల పరిధి లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు మొక్కల సంరక్షణ ను జియో ట్యాగింగ్ ద్వారా పరి వేక్షిస్తామన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్ ప్యాక్ జగిత్యాల అధ్యక్షులు పత్తి మహిపాల్ రెడ్డి కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు సహకార శాఖ అధికారులు సాయి కుమార్ సుజాత జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల తదితరులు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్...



కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమం హైదరాబాదులో నిర్వహించ తలపెట్టారు ఇట్టి కార్యక్రమానికి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇట్టి సమ్మేళనానికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

జగిత్యాల జూలై 04 (వుదయం ప్రతినిధి) మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పని చేశారని ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు మహనీయులను ఒక కులానికో ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో





అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత బీసీ సంక్షేమ అధికారి జి సునీత జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి రవి పిడిఆర్ డిఏ రఘువరన్ ఇతర జిల్లా అధికారులు కలెక్టరెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి....

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి నారాయణ...**



జగిత్యాల జులై 04 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ అన్నారు శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను తరగతి గదులను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు రెగ్యులర్ గా హాజరు కావాలన్నారు విద్యార్థులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తుమందు పదార్థాలకు దూరంగా ఉండాలని లేనిచో భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు మత్తు పదార్థాలకు అలవాటు పడితే నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారు త్వరలోనే అన్ని జూనియర్ కళాశాలల్లోని తరగతి గదుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు జరుగుతుందన్నారు విద్యా బోధనలో నాణ్యత కోసం ప్రతి తరగతి గదిలో సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతుందన్నారు

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి శ్రీవాణి అధ్యాపకులు అత్తినేని శ్రీనివాస్ యముల శ్రీనివాస్ మహమ్మద్ నవాబ్ వేనపెల్లి సంధ్య పురాణం శ్రీధర్ బాసని నరేష్ దమ్మయ్యగారి శ్రీకాంత్ గగడం రచన కేశవేణి శ్రీనివాస్ నగునూరి పూర్ణిమ కడారి అనూష లైబ్రేరియన్ ఆవారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారి జయంతి వేడుకలు...

**రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల జూలై 04 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కె రోశయ్య జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని తెలిపారు ఆయన ప్రజా సేవా నిబద్ధత పరిపాలనలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ సిబ్బంది ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు





# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...

## మున్సిపల్ కమిషనర్ రవీందర్
## ఒక మార్పు...అభివృద్ధికి మలుపు...





కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి)100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరమని తెలిపారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భంగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసి వేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ పర్యవేక్షక అధికారులు వార్డ్ ఆఫీసర్లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ చిరంజీవి



కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

# కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రెవ వి. యేసయ్య ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే



కోదాడ టౌన్ జూలై 6(వుదయం) స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రైస్తవ సువార్త నిమిత్తం యేసు ప్రభువు శిష్యులలో ఒకడైన తోమా దక్షిణ భారతదేశానికి క్రీస్తు శకం 52వ సంవత్సరంలో విచ్చేసి కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో అనేకమంది సత్య సువార్తను బోధించి రోగులను బాగు చేసి దేశమంతా సువార్తను ప్రకటించాడన్నారు. యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ నాయకులు పాల్గొని క్రీస్తు కొరకు హత సాక్షులైన వారిని గురించి మాట్లాడి నివాళులర్పించారు. ఈ

ఈ కార్యక్రమంలో. అసోసియేషన్ నాయకులు దైవజనులు యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ కోఆర్డినేటర్ రెవ సుందర్ రావు, కోదాడ నియోజకవర్గ సెక్రెటరీ రెవ. రాజేష్, కోదాడ పట్టణ ప్రెసిడెంట్ రేవ ప్రభుదాస్, అనంతగిరి మండల ప్రెసిడెంట్ రేవ. డానియల్, అసోసియేషన్ మెంబర్స్ రేవ. సామ్యేల్, రేవ నెహెమ్యా, యువరాజ్, బాబు మోజస్ ఇస్మాయిల్, కిరణ్, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళులు



పెద్దపల్లి జిల్లా , జూలై, 4(వుదయం) ప్రతినిధి: ఆల్వేస్ నెంబర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ రోశయ్య రాజకీయ జీవితానికి గుర్తుగా ఆయన సేవలను స్మరించుకుంటూ అధికారులు పుష్పాంజలులు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, ఏపీవో మంజుల, టిఏ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు రోశయ్య నిష్పక్షపాత పాలన,

ప్రజాప్రయోజనాలపైన ఆయన చూపిన నిబద్ధతను గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా రోశయ్య ఉజ్వల ముద్ర వేసిన వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యాలయం ఆవరణలో రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి మౌనప్రార్థన నిర్వహించారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా పవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట్ దాస్**



సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట దాస్అన్నారు శుక్రవారం నాడు జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం వసతి గృహాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

జిల్లా గౌరవ కలెక్టర్ %౮% జిల్లా మెజిస్ట్రేట్ బాదావత్ సంతోష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మ ఆదేశానుసారం ఈరోజు స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తో కలిసి పాలెం గ్రామంలోని ఎస్సీ బీసీ బీసీ రెండు హాస్టల్స్ ను (వసతిగృహాలను) సందర్శించి అక్కడ ఉన్న పరిసరాలను వంటగదిని వంట సామాగ్రిని నీటి నిల్వలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతిగృహాల నందు విద్యార్థులు సమూహంగా ఉన్నందున గజ్జి (తామర) చర్మ వ్యాధులు ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదేవిధంగా పరిశుభ్రమైన నీటిని వాడనిచో వాంతులు నీళ్ల విరోచనాలు జాండీస్ టైఫాయిడ్ వచ్చే అవకాశాలు ఉన్నట్టు తెలియజేశారు అదే విధంగా వర్షాకాలం నందు ఈ నాలుగు నెలలు దోమలు ఈగలు అధికంగా ఉత్పత్తి జరుగుతుందని వాటి దోమల వల్ల వచ్చే చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా ఫైలేరియా మెదడు వాపు తో పాటు ఇతరతర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాష్(భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ సబ్బుతో సూచించిన ప్రకారం చేతులు కడుక్కోవాలి అని తెలియజేయడం జరిగింది) యొక్క ప్రాముఖ్యత వారానికి ఒకసారి గోళ్లు కట్ చేసుకోవాలని సూచించడం జరిగింది

పరిసరాల పరిశుభ్రత వంట గదులను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు

లిఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ హాస్టల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు వార్డెన్స్ శ్రద్ధతో తమ పిల్లలుగా భావించి వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏదేని వైద్య సహాయం అవసరం ఉంటే స్థానికంగా ఉండే వైద్య సిబ్బందితో సంప్రదించాలని సూచించారు ఇంకా ఏమైనా ప్రాబ్లం అధికంగా ఉంటే 24 గంటలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సేవలు వినియోగించుకోవాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీహెచ్వో బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ మల్లిక ఆశా వర్కర్లు పార్వతి షమీం విజయ లీల వరలక్ష్మి జయమ్మ హాస్టల్ వార్డెన్సు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యాదయ్య జయశంకర్ సుధాకర్ మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పారడైజ్ పాఠశాలలో మెహందీ వేడుకలు



కరీంనగర్ 04(వుదయం ప్రతినిధి):కరీంనగర్ రేకుర్తి లోని స్థానిక పారడైజ్ పాఠశాలలో మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలోని బాలికలు పాల్గొని వివిధ నమూనాలతో, ఆకృతులతో డిజైన్లతో తమ తోటి విద్యార్థినుల చేతిపై వేస్తూ సందడి చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ డాక్టర్.పి. ఫాతిమా రెడ్డి గారు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా మెహందీ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆషాడమాసంలో వచ్చే చర్మ వ్యాధుల నుండి రక్షించి చర్మ సౌందర్యానికి మెహందీ ఉపయోగపడుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ డా || పి. ఫాతిమా రెడ్డిప్రిన్సిపాల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 7 9వ వర్ధంతి వేడుకలు..



మెట్ పల్లి జూలై 4 (వుదయం విలేఖరి) మెట్ పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ తుల ఉమ రాజేందర్ కురుమ సంఘ పట్టణ అధ్యక్షులు కోట రమేష్ లు కురుమ సంఘం సభ్యులు పూలమాల వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని అలా అయితే పిల్లలకు ఆయన తెలంగాణ పోరాట జీవిత చరిత్ర తెలుస్తుందని అలాగే ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని తదితరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే దొడ్డు కొమురయ్య పేరు యూనివర్సిటీకి పెట్టాలని ఆయన వర్ధంతి ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని కురుమ సంఘ తరఫున చేయడం జరిగిందన్నారు

ఈ కార్యక్రమంలో కురుమ సంఘా గౌరవాధ్యక్షులు కోట రమేష్ సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న కోరే గంగాధర్ కోట మహేష్ కోట సురేష్ మల్లేష్ కోరే రమేష్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు ఇల్లెందుల శ్రీనివాస్ మగ్గిడి వెంకట నర్సయ్య యమ రాజయ్య ఖుతుబోద్దీన్ పాషా కోట శ్రీనివాస్ కోరే రమేష్ కోట చిన్న నర్సింలు కోట శివయ్య కోట కుమార్ గడ్డం చిన్న మల్లేష్ ఎల్లయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

# మండల విద్యాధికారి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం...

**యూనిఫామ్ టెక్స్ బుక్స్ వర్క్ బుక్స్ ప్రతి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి...**
**వర్షాకాలం మరమ్మతులు ఉన్న భవనాలలో విద్యార్థులను కూర్చోబెట్టరాదు...**
**మండల విద్యాధికారి గంగుల నరేశం**



కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండల విద్యా వనరుల మండల విద్యాధికారి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించి విద్యా సంబంధమైన విషయాలు యూనిఫామ్ టెక్స్ బుక్స్ వర్క్ బుక్స్ ప్రతి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఆన్లైన్లో నమోదు చేయాలని వర్షాకాలం మరమ్మత్తులు ఉన్న భవనాలలో విద్యార్థులను కూర్చోబెట్టరాదని పరిసరాలను వంటగది మైదానం శుభ్రంగా ఉంచుకోవాలని ప్రధాన ఉపాధ్యాయులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ప్రతి పాఠశాలలో న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్ ఉండేలా చూడాలని కోరారు ఈ విద్యా సంవత్సరం అత్యధిక విద్యార్థుల నమోదు సాధించిన ప్రధానోపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి ఆనందరావు ఎన్ భూమయ్య ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జోగన్ పల్లి లో ఘనంగా జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు...

**గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యవసర వస్తువులు రెయిన్ కోట్ ల పంపిణీ**



కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగిన్ పల్లి గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడీ నర్సింగరావు పుట్టిన రోజు సందర్భంగా జోగన్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామపంచాయతీ లో పని చేసే పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులతో పాటు రేయిన్ కోట్ పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ గ్రామ కమిటీ అధ్యక్షులు బిట్కు సహదేవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం గౌతమ్ రెడ్డి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ఇంద్రాల అశోక్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు